

బిసి రిజర్వేషన్లకు పార్లమెంట్‌లో చట్టం చేయాలి 6

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
గురువారం | 16 అక్టోబరు , 2025 | పేజీలు : 06

# బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటాం

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

### అల్మట్టి ఎత్తు పెంచడాన్ని అంగీకరించం...

### నదీ జలాల విషయంలో రాజీ ప్రసక్తే లేదు

### కృష్ణా జలాశయాలలో 70 శాతం వాటా రావాల్సిందే



**ప్రజాపక్షం/కోదాడ:** బనకచర్ల ప్రాజెక్టును ఎట్టిపరిస్థితిలో అడుకుంటామని, అందుకు రాజీపడే ప్రసక్తే లేదని రాష్ట్ర బారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మాత్యులు ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కోదాడ పట్టణ సూర్యాపేట రోడ్డులోని కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కోదాడ, హుజూర్‌నగర్ నియోజవర్గాల సంగతన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బనకచర్ల విషయంలో బిఆర్‌ఎస్ నాయకులు ప్రజలలో గందరగోళం సృష్టించేందుకు కుట్రలకు తెర తీసారని, ప్రాజెక్టు విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ప్రాజెక్టును అడ్డుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కుల అధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా ప్రతిఘటిస్తుందని తెలిపారు. కృష్ణానది జాలలలో 70 శాతం వాటాను దక్కించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో కృషి చెస్తుందని, కృష్ణా జలవివాదాల ట్రిబ్యునల్‌తో పాటు, సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తున్నామని గుర్తు చేశారు. ట్రిబ్యునల్‌కు మంత్రి హోదలో హజరైన మెట్టమొదటి మంత్రిని తానేనాని అన్నారు. బిఆర్‌ఎస్ పాలనలో నీటిపారుదలపై 80వేల కోట్లు ఖర్చుపెట్టిన వారు ఏమిసాధించలేదని ఏద్దేవా చేశారు. కాశేశ్వర్యంతో సాగులోకి వచ్చింది నామ మాత్రపు ఆయకట్టేనాని, పాలమూరు, రంగారెడ్డి, సీతారాం ప్రాజెక్టులతో ఓనగూరి ప్రయోజనం ఏమి లేదని, పెండింగ్ ప్రాజెక్టులు ప్రాధన్యత క్రమంలో పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం పార్టీ బలోపేతానికి, డి.సి.సిల ఎంపికకు అభిప్రాయ సేకరణ చేశారు.

**మెగాజాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి**

హుజూర్‌నగర్ నియోజవర్గ కేంద్రంలో ఈనెల 25న ''సింగరేణి కాలరీస్, డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ ఆఫ్ తెలంగాణ'' సౌజన్యంతో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాను ఈప్రాంత నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర బారీ నీటిపారుదలశాఖ మాత్యులు ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. 150 కంపెనీలు పాల్గొను ఈమేళాలో 10వ తరతగతి నుండి డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటిఐతో పాటు వివిధ వృత్తి విద్య కోర్సులు పూర్తిచేసిన వారందరి పాల్గొని ఉపాది అవకాశాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలు ఏ.ఐ.సి.సి పరిశీలకులు సారత్‌రైత్, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, పి.సి.సి డెలిగేట్లు చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథలయ చైర్మన్ వంగవీటి రామారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బలమైన అహారం తీసుకోవాలి

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : తల్లులు, పిల్లలు మంచి అహారం తీసుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మండలకేంద్రంలో రైతు వేదికలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమంలో ముఖ్య అథిదులుగా ఎమ్మెల్యే మందుల సామేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో తల్లులకు, పిల్లలకు పౌష్టికాహారం ప్రభుత్వం అందిస్తూ మేలైన అహారంపై అవగాహన కల్పిస్తున్నారు. అందరూ పాటించాలని అన్నారు. ఏది తినాలో ఏది తినవద్దో ఏర్పాటు చేసిన స్టాళ్ళను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# పేద రైతుల పొట్టగొట్టొద్దు

### భూమికి భూమి ఇవ్వాలి

### ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్‌పై కిషన్‌రెడ్డి స్పందించాలి

### సారవంతమైన భూములను లాక్కోవడం సరికాదు

### అమరావతి కంటే మిన్నగా చౌటుప్పల్ రైతులకు న్యాయం చేయాలి

## సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని దివిస్ లాబొరేటరీస్ పరిశ్రమను కాపాడేందుకు పేద రైతుల పొట్టగొడతారా అని సిపిఐ జాతీయ కార్యదర్శి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ప్రకారం భూములు కోల్పోతున్న రైతుల భూములను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ ను ఆశాస్త్రీయంగా రీజనల్ రింగు రోడ్డు నుంచి 40 నుంచి 60 కిలోమీటర్లు తీసుకొని చౌటుప్పల్ కు ఉత్తర దక్షిణ ప్రాంతంలో 28 కిలోమీటర్లు ఎందుకు కుదించారని ఆయన నిలదీశారు. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ను పాము వంకర లాగా తిప్పుతూ ఒకచోట 50 కిలోమీటర్లు మరోచోట 60 కిలోమీటర్లు చౌటుప్పల్ దగ్గరికి వచ్చేసరికి 28 కిలోమీటర్లు ఎన్ని రకాలుగా మార్చడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటో బయట పెట్టాలన్నారు.ఓఆర్ ఆర్ నుండి త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ సమాంతర దూరం నుంచి మార్చాలన్నారు. ప్రస్తుత అలైన్మెంటు దివిస్ ఫార్మా కంపెనీ కాపాడడం కోసమే మార్చినట్టు తెలుస్తుందన్నారు. ఫార్మా కంపెనీల కోసం కాకుండా పేద రైతులను దృష్టిలో పెట్టుకొని శాస్త్రీయంగా అలైన్మెంట్ చేయాలని, సన్న చిన్న కారు రైతులను నాశనం చేసి వారి శవాలపై రోడ్లు నిర్మిస్తామంటే చూస్తూ ఊరుకోమన్నారు.అమరావతి కంటే చౌటుప్పల్ లో భూముల విలువ తక్కువేమీ కాదని...జాతీయ రహదారి ఆనుకుని ఉన్న భూములు కోల్పోయే భూమికి భూమి లేదా బహిరంగ మార్కెట్ ధర ఇవ్వాల్సిందేనని అన్నారు.రాచకొండ ప్రాంతం లో భూములు ఏమవుతున్నాయని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలో ప్రస్తుత అలైన్మెంట్ మూలంగా విలువైన భూములను ఇండ్లు తమ ఫ్లాట్లకు కూడా భారీ నష్టం వాటిల్లుతుందని, త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ 60 కిలోమీటర్ల దూరానికి మార్చాలని అక్కడ కూడా భూమి పోయే రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూమికి భూమి ఇవ్వాలని లేని ఎడల బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం 3 రెట్లు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. అలాగే త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల సమస్యలపై శాసన మండలి సమావేశంలో చర్చిస్తామని, ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తామని



తెలియజేశారు. అలాకాకుండా ఫార్మా కంపెనీల కొమ్ము కోస్తూ పేద రైతుల జీవితాలతో చెలగాటం ఆడాలని చూస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సహాయ కార్యదర్శి సత్యనారాయణ, భూ నిర్వాసితులు చింతల దామోదర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి,కురిమిద్దె శ్రీనివాస్,బోడ సుదర్శన్, కల్లెం కృష్ణ, ఎండీ ఇమ్రాన్,పెరబోయిన మహేందర్, పగిల్ల మోహన్ రెడ్డి,పిల్లి శంకర్, కొండూరి వెంకటేష్, ఉడుత రామలింగం, బద్దుల సుధాకర్, భూ నిర్వాసితులు సందగల మల్లేశం, జాల శ్రీశైలం, బోరం ప్రకాష్ రెడ్డి, గుండె బొయిన వేణు, మార్గం నరసింహా, సుర్కంటి శశికళ, భారతమ్మ పాల్గొన్నారు.



# రైతులకు మద్దతు ధర కల్పించేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్** : రైతులకు మద్దత ధర కల్పించేందుకు ఇందిరా క్రాంతి పథకం (ఐకెపి) ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని బాలెంల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామసాని రమేష్, మాజీ ఎంపిపి భూక్యా కాంత, మాజీ వైస్ఎంపిపి రామసాని శ్రీనివాస్, దండు మైసమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ తంగెళ్ళ కరుణాకర్‌రెడ్డి, నాయకులు మల్లేష్ గౌడ్, దాసు పాల్గొన్నారు.

## అబ్రహం కుటుంబాన్ని పరామర్శ



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : పట్టణంలోని హైమానగర్‌కు చెందిన రిటైర్డ్ మార్కెట్ సూపర్‌వైజర్ వల్లమల్ల అబ్రహం ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మార్కెట్ కార్యదర్శి ముక్రం (ఫసియోద్దీన్)తో కలిసి అబ్రహం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్‌అలీ, పిసిసి ఎస్‌సి సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ళ రమేష్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/మోతె** : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ ఆంజనేయులు అన్నారు. మండల పరిధిలోని కొత్తగూడెం, తుమ్మలపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు మద్దతు ధరను ఇస్తుందని ప్రతి ఒక్కరు కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యం అమ్ముకోవాలన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ జడ్‌పిటిసి పి పుల్లారావులతో కలిసి విభళాపురం, రాం పురం తండ ఐకెపి కేంద్రాలను ఆయన ప్రారంభించారు.



# రైతులు దళారులకు అమ్మి మోసపోద్దు

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : రైతులు ధాన్యం ధళారులకు అమ్మిపోసపోవద్దు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. బుధవారం మండలంలోని చిర్రగూడూరు గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ధళారులకు అమ్మిపోసపోవద్దని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు జరిగితే సంబంధించిన అధికారుల ఫోన్ నెంబర్లు, మద్దతు ధర అవగాహన ఫ్లెక్సీలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి,



మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విమల, వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చంద్రయ్య, సిఈఓ వెంకటేశ్వర్లు, ఏఓ పాండురంగాచారి, కాంగ్రెస్ పార్టీ మండలపార్టీ అధ్యక్షులు జోజి, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నాయకులకు ఘనస్వాగతం



**ప్రజాపక్షం/చౌటుప్పల్** : నూతనంగా సిపిఐ జాతీయ కార్యదర్శిగా ఎన్నికై తొలిసారి చౌటుప్పల్‌కు వచ్చిన కామ్రేడ్ పల్లా వెంకట్ రెడ్డి సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డిలకు బుధవారం ఏఐటియుసి సివిల్ సప్లయి హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాలువా మరియు పూలదండతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కురిమిద్ద శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, కళ్లెం కృష్ణ, బోడ సుదర్శన్, పెరబోయిన మహేందర్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సివిల్ సప్లై హమాలీ యూనియన్ అధ్యక్షులు పాపగల్ల శంకరయ్య, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరు వెంకటేష్, నాయకులు రాంలింగయ్య, సివిల్ సప్లయి హమాలీ లు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం/చౌటుప్పల్** : నిషేధిత జాబితా నుండి తమ భూములను తొలగించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ ఆధ్వర్యంలో అల్లాపురం రైతులు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ పరిధిలోని సర్వేనెంబర్ 106లో అల్లాపురం రైతులకు పట్టా భూములున్నాయని, 2018లో రైతులకు పాస్ బుక్కులు ఇచ్చారని పేర్కొన్నారు. పట్టాదారు పాస్ బుక్కులు వచ్చి దాదాపు 8సంవత్సరాలు అవుతున్నా, అవసరమైన రైతులు తమ భూములను అమ్ముకోవడానికి వీలు లేకుండా నిషేధిత జాబితాలో చేర్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేనెంబర్ 106ను పూర్తిస్థాయిలో సర్వే చేసి నిషేధిత జాబితా నుంచి తొలగించాలని విన్నవించారు. కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్, అల్లాపురం తాజా మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకుడు అర్ర వెంకట్ రెడ్డిల ఆధ్వర్యంలో అల్లాపురం గ్రామ రైతులు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్ హనుమంతరావును కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ఏడి, ఆర్డీవోలకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు స్పందిస్తూ రాచకొండ పరిధిలోని సర్వే నెంబర్ 106ను సర్వే నెంబర్‌ను పూర్తిస్థాయిలో సర్వే చేయించి, రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వాళ్ళు అల్లాపురం గ్రామ రైతులు వరకాంతం రవీందర్ రెడ్డి, ముత్యాల కృష్ణారెడ్డి, సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి, సింగిరెడ్డి జంగారెడ్డి, సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల ప్రతాపరెడ్డి, భూతం లింగస్వామి, భూతం యాదయ్య, బొడ్డు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలో పోషణమాసం కార్యక్రమం

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : ఐసిడిఎస్ భువనగిరి ప్రాజెక్టు, రాయగిరి సెక్టార్‌లోని రాయగిరి అంగన్ వాడీ కేంద్రంలో బుధవారం పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ డిడబ్ల్యూలో నర్సింహారావు మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాలలో గర్భిణీలు, బాలింతలు, చిన్న పల్లల పోషణ గురించి తెలియజేశారు. అలాగే (ఐవైసిఎఫ్) సలహాలు, అలాగే పరిశుభ్రత, ఋతు క్రమ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు, 6 నెలలు పూర్తైన పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ప్రాజెక్ట్ సిడిపిఒ 9. శైలజ, ఏసిడిపిఓ పి. యామిని, రాయగిరి సెక్టార్ సూపర్ వైజర్ 5. ఉమ, ఆయుష్ మెడికల్ ఆఫీసర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే నందనం, రాయగిరి సెక్టార్ల అంగనవాడి టీచర్లు, గర్భిణీ, బాలింత పిల్లల తల్లులు హాజరైనారు.





# ప్రతి విద్యార్థి మంచి ఆశయం, లక్ష్యంతో ముందుకెళ్ళాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట** : ప్రతి విద్యార్థి మంచి ఆశయం, లక్ష్యంతో ముందుకెళ్ళాలని జిల్లా ఎస్‌పి కె నరసింహ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ ప్రజాభరోసా అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శాంతిభద్రతలు, చట్టాలు, మంచి ప్రవర్తన, విద్యార్థి ఉన్నత లక్ష్యాలు, పట్టుదలతో కృషి చేయడం, విజయాల గురించి అవగాహన కల్పించారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి పురస్కరించుకొని ఆయన జీవితం గురించి, సాధించిన విజయాలు, దేశానికి చేసిన సేవ, కృషి గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకొని ఆశయ సాధన కోసం కృషి చేస్తే విజయాలు వస్తాయని తెలిపారు. చదువు చాలా విలువైనది ప్రపంచంలో చదువుతోనే విజ్ఞానం వెలుగొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ సిఐ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, ఎస్ఐలు, కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్దతు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సంఘాలతో ఏర్పడిన బిసి జెఏసి ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు తెలంగాణ జనసమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలంగాణ జనసమితి సూర్యాపేట నియోజక వర్గ ఇంచార్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ తెలిపారు. బుధవారం సమితి జిల్లా అధ్యక్షుడు గట్ల రమాశంకర్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కేవలం భౌతిక సరిహద్దుల కోసం మాత్రమే కాదు సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వ సాధన కొరకు సామాజిక ప్రజాస్వామ్య తెలంగాణ నిర్మాణం కొరకు అన్నారు. ఈనెల 16న పట్టణంలోని మహావీర్ ఫుడ్ కోర్టు కాన్ఫరెన్స్ హాల్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు గట్ల రమాశంకర్ తెలిపారు. సమావేశానికి వివిధ బిసి సంఘాల బాధ్యులు, సామాజిక ఉద్యమ శక్తులు, దళిత బహుజన శక్తులు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో నారబోయిన కిరణ్ కుమార్ ముదిరాజ్, బొడ్డు శంకర్ గౌడ్, బొమ్మగాని వినయ్‌గౌడ్, జాటోత్ శ్రీను నాయక్, సుమన్ నాయక్, పిట్టల మురళి ముదిరాజ్ పాల్గొన్నారు.

# కోలాట బృందానికి చీరల పంపిణీ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : గత 45 రోజులుగా కోలాటంలో శిక్షణ పొందిన మహిళలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మద్దెబోయిన శ్రీనివాస్ శైలజ చీరలు పంపిణీ చేశారు. బుధవారం దురాజుపల్లి ఎస్‌సి కాలనీకి చెందిన 40 మంది మహిళలు గత 45 రోజులుగా శిక్షణ పొందుతున్నారు. శిక్షణ ముగింపు సందర్భంగా ప్రదర్శ కోసం చీరలను కావాలని కోరడంతో వెంటనే స్పందించి మద్దెబోయిన శ్రీనివాస్ శైలజలు దాతృత్వంతో చీరలు అందించడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ శైలజ మాట్లాడుతూ కోలాట ప్రదర్శన ఆధ్యాత్మిక చింతన, మానసిక స్థైర్యం, శారీరక సౌష్టవాన్ని కలిగిస్తుందన్నారు. అనంతరం జరిగిన జడకొప్పు కోలాటం అద్యంతం ఆకర్షణీయంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పఠాన్ నబీఖాన్, ఉపాధ్యక్షులు మద్దెబోయిన తిరుమలేష్, కొత్తపల్లి వెంకన్న, సయ్యద్ జావిద్, వినయ్ వర్మ, వల్లపట్ల శివకృష్ణ, నయీం, మొండికత్తి గోపిచంద్, నవీన్, మహిళలు పాల్గొన్నారు.





## సంస్థాగతంగా పార్టీగెలుపు కోసం సమష్టిగా కృషి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచేందుకు సంస్థగతంగా సమష్టిగా కృషి చేయాలి చేసి అఖండ మెజారిటీ సాధించాలని పార్టీ కార్యకర్తలతో బుధవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరో సారి స్పష్టం చేశారు. పోచంపల్లి మండలం పిలాయిపల్లి గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు అందెల మహేష్, గ్రామ ఉపాధ్యక్షులు గ్యార మహేష్ బీఆరెస్ పార్టీని వీడి ఎమ్మెల్యే గసమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు ఆయన దిశా నిర్దేశం చేశారు.

## పశుసంపద అభివృద్ధికి టీకా



**ప్రజాపక్షం/కోదాడ:** ఆరోగ్యవంతమైన పశుసంపద అభివృద్ధికి ప్రతి పాడిరైతు తమ పశువులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత గాలికుట్టు టీకాను అందించాలని కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా॥ పి.పెంటయ్య అన్నారు. బుధవారం కోదాడ పట్టణ పరిధి బాలాజీనగర్‌లో 7వ విడత గాలికుంటు టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభిచి మాట్లాడారు. సీజనల్‌గా పశువులలో వ్యాపించు వ్యాదుల నివారణకు టీకాలు తప్పని సరిగా వేయించాలని, పట్టణంలోని ప్రతి వార్డుకు తమ సిబ్బంది ఇంటి వద్దకు వచ్చి పశువులకు టీకాలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం నవంబర్ 14 వరకు కోనసాగుందని, పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోషకాహారంపై అవగాహన అవసరం

**ప్రజాపక్షం/చింతలపాలెం :** పోషకాహారంపై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరి అని చింతలపాలెం తహశీల్దార్ సురేందర్ రెడ్డి అన్నారు. బుధవారం దొండపాడు హైస్కూల్‌లో పోషణ మాసం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు, అక్షరాభ్యాసం కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హెల్త్ డిపార్టుమెంట్ సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోషకాహారంతో రక్తహీనత దూరం




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** గర్భిణీలు నాణ్యమైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వ్యాధి నిరోదక శక్తి పెరుగుతుందని నల్లగొండ సీడీపీఓ తూముల నిర్మల అన్నారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో పానగల్, చర్లపల్లి, గొల్లగూడ సెక్టాలలోని గర్భిణీలకు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న మానవ జీవన క్రమంలో ఆహారం పట్ల సమతుల్యత పాటించడంపై ఎవరికి తగిన అవగాహన లేకపోవడం వల్ల గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు. ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులను లక్ష్యంగా చేసుకుని ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో మంచి పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు లక్ష్మమ్మ, పార్వతి, సరస్వతి,అంగన్వాడీ టీచర్లు శ్రీలక్ష్మి, అనిత,సరిత,భాగ్యలక్ష్మి,రజిత, సునంద, సావిత్రమ్మ, ప్రకృతాంబ, రాజేశ్వరి, పద్మ, భారతి ఆశ వర్కర్లు, గర్భినీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## బిసిల బంద్‌కు అందరూ సహకరించాలి

**ప్రజాపక్షం/చిట్యాల:** ఈ నెల 18న బిసి సంఘాలు జరుపతలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్‌కు ప్రజలంతా సహకరించి విజయవంతం చేయాలని మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కూనూరు సంజయ్‌దాస్ ఒక ప్రకటనలో కోరారు. బిసి వర్గాల హక్కుల సాధన కోసం, రాజకీయాలల్లో ప్రాధాన్యత, విద్యా, ఉద్యోగ రంగాలలో అవకాశాలు న్యాయంగా జరుగాలన్న డిమాండ్‌తో బంద్ నిర్వహించడం సముచితమైనదన్నారు. బిసి వర్గాలు రాష్ట్ర నిర్మాణంలో, అభివృద్ధిలో కీలక పాత్ర పోషించినా వారికి ఇప్పటికి కూడా తగిన గౌరవం, స్థానాలు లభించకపోవడం బాధాకరమని, వెంటనే బిసి వర్గాల సమస్యలపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో బిసి రిజర్వేషన్ అమలుకు కృషి చేయాలని సంజయ్‌దాస్ కోరారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన యశ్వంత్‌రెడ్డికి అభినందనలు




**ప్రజాపక్షం/చండూరు:** నల్లగొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ పరిధిలోని లక్కినేని గూడెంకు చెందిన ఏనుగు అమరేందర్‌రెడ్డి మాధవి కుమారుడు యశ్వంత్ రెడ్డి ఇటీవల ప్రకటించిన నీట్ ఫలితాలలో వనపర్తి మెడికల్ కాలేజీ లో ఎంబిబిఎస్ సీటు సాధించాడు. మెడికల్ సీటు సాధించిన యశ్వంత్ రెడ్డిని స్థానిక గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనవాసులు బుధవారం చండూరులోని గాంధీజీ పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఏనుగు అమరేందర్‌రెడ్డి మాధవి దంపతులు వ్యవసాయం చేస్తూ తన ఇద్దరు పిల్లలును కష్టపడి చదివించారని అన్నారు. ఇద్దరూ ఏనుగు హారిక , ఏనుగు యశ్వంత్ రెడ్డి ఎంబిబిఎస్ సాధించడం గర్వకారణమన్నారు. గతంలో వీరిద్దరు చండూరులోని గాంధీజీ విద్యా సంస్థలో 10వ తరగతి వరకు చదివారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న , ప్రిన్సిపాల్స్ భార్గవ్ ,పులిపాటి రాధిక, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## గాలికుంటు నివారణ టీకాలను సద్వినియోగం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నల్లగొండ జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని యాద్గార్‌పల్లి పశువైద్యశాలలో నిర్వహించిన పశువులకు గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. నెల రోజులపాటు ఈ గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం జరుగుతుందని కావునా పాడి రైతులు తమ పశువులను పశువైద్యశాలకు తీసుకొచ్చి టీకాలు వేయించాలని అన్నారు. వ్యవసాయంలో పశుసంపద వల్ల తయారయ్యే సేంద్రీయ ఎరువుల వాడకం పెంచుకోని రసాయన ఎరువులను తగ్గించాలని కోరారు. తద్వారా బలమైన ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేయగలమని సూచించారు. కార్యక్రమంలో నాయకులు గాయం ఉపేందర్‌రెడ్డి, అప్పనబోయిన వెంకటయ్య, తలకొప్పుల సైదులు, జంగిలి లింగయ్య, జిట్టబోయిన వెంకన్న, నాగిరెడ్డి, వెంకట్‌రెడ్డి, పశువైద్యులు, పశువైద్యులు, జె.వెంకట్‌రెడ్డి, శంకర్‌రావు, జ్ఞానేశ్వర్ ప్రసాద్, దుర్గ రమాదేవి, సందీప్, నాగేందర్, చిరంజీవి, జానిపాషా, కృష్ణ, పాడి రైతులు పాల్గొన్నారు.

## దాతల సహాయం అభినందనీయం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రభుత్వ పాఠశాలకు దాతలు చేస్తున్న సహాయం అభినందనీయమని ఎంఈవో రావూరి బాలునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని ఉట్లపల్లి ప్రభుత్వ పాఠశాలకు ప్రధానోపాధ్యాయురాలు ఎస్‌కె.సలీమా రూ.20వేల టీవీని బహూకరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులకు డిజిటల్ విద్యను సులభంగా బోధించడానికి టీవీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. టీవీని బహూకరించిన ప్రధానోపాధ్యాయురాలు సలీమాను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సిపిఆర్ శిక్షణ అందరికీ అవసరమే

**ప్రజాపక్షం/మోటకొండూరు :** సిపిఆర్ శిక్షణ అందరికి అవసరమేనని ఎదో ఒక సమయంలో ఉపయోగపడవచ్చని అందరు సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ హేమంత్ కుమార్ అన్నారు. ఆయనమోటకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం సిపిఆర్ (కార్డియో పల్మనరీ రెసిసి అవగాహన కార్యక్రమంలో పాల్గోని ఉద్యోగులకు, ఆరోగ్య వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇందిర, ఎంపీఓ చంద్రశేఖర్, పంచాయతీ సెక్రటరీలు, ఏఎస్ఐ మల్లేశ్, పోలీసు సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హారిక, పార్వతమ్మ, ఎంఎల్‌హెచ్‌పి, హెచ్ఎస్ అంజుమ్, నర్సింహా, స్టాఫ్ నర్స్ కవిత, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, ఎల్డిసి సందీప్, ఫార్మసిస్ట్ జగదీష్, ఉప కేంద్రాల ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యమాలకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై విద్యార్థులు ఉద్యమాలు సిద్ధంగా ఉండాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ పిలుపునిచ్చారు. పట్టణంలో డిగ్రీ కళాశాల విద్యార్థులకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడుగడుగునా బీసీలను అణచివేస్తున్నాయని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు విద్యార్థి లోకం ముందుండి ఉద్యమం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలను విద్యా, ఉద్యోగ, రాజకీయరంగంలో అణిచివేస్తుందన్నారు. కార్యక్రమంలో జక్కా నాగేశ్వర్‌రావు, ఎర్రబెల్లి గంగాధర్, పట్టేటి రమేష్, శంకర్, నవీన్, ఉపేందర్ పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే బిసి భవనంలో వసతులు కల్పించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని మహాత్మ జ్యోతిబా పూలే, బీసీ భవనంలో వసతులు కల్పించాలని బీసీ జేఏసీ నాయకులు బుధవారం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ భవనానికి ఒకటే ద్వారం ఉండడం వల్ల సమావేశాలు జరిగిన తరువాత ఒకే ద్వారం గుండా రావడం ఇబ్బందిగా ఉందని, రెండు ద్వారాలు ఏరాపటు చేయాలన్నారు. అదేవిధంగా భవనంలో నీటి వసతి, టాయ్‌లెట్స్ లేవని అన్నారు. భవనం చుట్టు మట్టిపోయకపోవడంతో కుంగిపోయే అవకాశం ఉందని వెంటనే భవనంలో కుర్చీలు, ఫర్నీచర్, మైక్ వంటి వసతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో దాసరాజు జయరాజు, కోల సైదులు, నల్లగంతుల నాగభూషణం, చిలుకూరి శ్యామ్, మహమ్మద్ ఇలియాస్ తదితరులు ఉన్నారు.



## నూతన నియామకం



**ప్రజాపక్షం/చిట్యాల:** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నల్లగొండ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా చిట్యాల పట్టణానికి చెందిన కంభంపాటి సతీష్ నియామకమయ్యారు. మంగళవారం జరిగిన కొత్త నియామకాలలో ఎన్నికల ఇంఛార్జ్ ఏడు కొండల వెంకటేశం ఒక ప్రకటన విడుదల చేస్తూ నూతనంగా నియామకమైన వారు సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలోని కుమ్మరులంతా ఐకమత్యంతో ఉంటూ ముందుకు సాగాలని సూచించారు. నూతనంగా నియామకమైన సతీష్‌ను పట్టణ భవాని కుమ్మర సంఘం నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు అరూరి సత్తయ్య, నాయకులు తాడూరి చంద్రం, రాధారపు గిరి, కమ్మంపాటి మల్లేష్, బొడ్డుపల్లి లింగయ్య, రాధారపు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి టీకాలు



**ప్రజాపక్షం/గుండాల;** ప్రతి రైతు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి డా. యాకుబ్ రైతులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలో సుమారు 236 పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పశువులకు సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉంటూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. టీకాలు వేయించడం ద్వారా పశువులు అనారోగ్యానికి గురికాకుండా ఉండి, అధిక పాల దిగుబడి లభిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాజు, గోపాల మిత్రలు గోవింద్, కిష్టయ్య, శ్రీను, నరేష్, శేఖర్, సోమశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## 'స్థానిక' ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించాలి

**ప్రజాపక్షం/మోతె :** స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. బుధవారం మండలంలోని బుర్కచర్ల గ్రామంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయాల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అడుగడుగున అవమానం చేస్తున్నారని అన్నారు. వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన హామీ నేటికి అమలు చేయడంలేదన్నారు. సంఘం జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, జిల్లా క్రమశిక్షణ కమిటి చైర్మన్ జంజీరాల సుధాకర్, నాయకులు ఉప్పునూతల నరసయ్య, నాయకులు కొండ సైదులు యాదవ్, మున్న మధు యాదవ్, వీరమ్మ, ఏసు సురేష్, బుల్లి పాల్గొన్నారు.



## పౌష్టికాహారంపై విద్యార్థులకు అవగాహన



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** పోషణ మాసంలో భాగంగా మండల పరిధిలోని గుమ్మడవెల్లి ప్రాథమికొన్నత పాఠశాలలోని ఆరు, ఏడవ తరగతి విద్యార్థులకు పోష్టికాహారంపై అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అబ్బనబోయిన వరలక్ష్మి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ కాలంలో వచ్చే పండ్లు, ఆకు కూరలు, కాయకూరలు ఆ కాలంలో తీసుకున్నట్లయితే మంచి పోషక విలువలు లభిస్తాయని విద్యార్థులకు సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు రేణుక మాట్లాడుతూ సిరి ధాన్యాలలో ఎక్కువ పోషకాలు ఉంటాయని, తక్కువ ధరలో లభిస్తాయని వాటిని తీసుకోవడం వలన రోగ నిరోదక శక్తి పెరుతుందని అన్నారు. అనంతరం బాలికలకు చిరు ధాన్యాలపై, బాలురకు వంటల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితియ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రేణుక, ఉపాధ్యాయులు శ్రీను, అంగన్‌వాడీ టీచర్ అరుంధతి, ఆయా సుమతి తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం





**ప్రజాపక్షం/చివ్వెంల :** ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యాన్ని అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని సూర్యనాయక్‌తండ, భద్యతండ, పందిబండ తండ ఐకెపి ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ సింగిల్ విండో చైర్మన్ వేములపల్లి వాసుదేవరావు, మార్కెట్ కమిటి డైరెక్టర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, నాయకులు చింతమల్ల రమేష్, యల్కపల్లి వెంకన్న, గుగులోత్ నాగు నాయక్, ధరావత్ మంగ్త్యనాయక్, ధరావత్ భాష, గోగుల ఈదయ్య, ధరావత్ రమేష్ నాయక్, వీరబోయిన మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

**సూర్యాపేట రూరల్...** దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట మండల పరిధిలో రాజానాయక్ తండ, లక్ష్మి తండ గ్రామాలలో ఐకెపి సెంటర్లను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సేవలు ఉపయోగించుకోవాలి



**ప్రజాపక్షం/దేవరకొండ;** ఐసిడిఎస్ ప్రాజెక్టు దేవరకొండ ఆధ్వర్యంలో పోషన్ మాసం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్ హాజరై మాట్లాడుతూ మన పరిసరాల్లో దొరికేటటువంటి ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు, సిరి ధాన్యాలు, చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల పౌష్టికాహారం లభిస్తుందని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారం అందరూ తప్పకుండా వినియోగించుకోవాలని , జంక్‌ఫుడ్ తినకుండా పోషక విలువలు కలిగినటువంటి ఆహారం తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో దేవరకొండ సిడిపివో చంద్రకళ మాట్లాడుతూ ఐసిడిఎస్ సేవలు అన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో దేవరకొండ ఎంపిడివో డానియల్, తహాశీల్దార్ మధుసూధన్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ జమున, ఆలంపల్లి నర్సింహా, మాజీ జెడ్పిటిసి అరుణసురేష్‌గౌడ్, జాన్‌యాదవ్, అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



**ప్రజాపక్షం/కోదాడ:** నిరుపేద కుటుంబంలో జన్మించి తన కృషి పట్టుదలతో విద్యావేత్త, శాస్త్రవేతగా, దేశ రాష్ట్రపతిగా అంచలంచలుగా ఎదిగిన భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా గ్రంథలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. బుధవారం పట్టణ గాంధీపార్కులో స్వర్ణభారతి, విజయీభవ ట్రస్ట్, ఇరుకుళ్ల ఫౌండేషన్, కిట్స్ కళాశాల వారి అధ్వర్యంలో నిర్వహించిన కలాం జయంతి వేడుకలలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం విశ్రాంత అధ్యపకులు శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు, మంత్రిప్రగఢ భరతారావు, పోతుగంటి నాగేశ్వరావులను పూలమాలలు, శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణభారతి ట్రస్టు ప్రదాన కార్యదర్శి ఓరుగంటి కిట్టు, చారుగండ్ల రాజశేర్, ఇరుకుళ్ల చెన్నకేశవరావు, పైడిమర్రి సత్యబాబు, ఓరుగంటి ప్రభాకర్, బండారు శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

బిఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె నయీం అధ్వర్యంలో కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో పైడిమర్రి సత్యబాబు, సంగిశెట్టి గోపాల్, హనుమానాయక్, మాజీ కౌన్సిలర్ మేదమెట్ల లలిత, సుందర్‌బాబు పాల్గొన్నారు.



## గ్రామశాఖ అధ్యక్షుడిగా నర్సింహ

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మరిపడిగ గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఏలూరి రాంరెడ్డి,సినియర్ నాయకులు వెల్లంకి సోమనర్సంహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మరిపడిగ గ్రామశాఖ అధ్యక్షుడిగా కొండబోయిన నర్సింహాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పానుగంటి గంగాధర్, సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా అనంతుల రాజు, యూత్ అధ్యక్షులుగా సింగారం రాజశేఖర్‌లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ గుడెపు కుమార్, పిఏసిఎస్ డైరెక్టర్ ఉప్పలయ్య, శ్రీనివాస్, లక్ష్మి నారాయణ, సత్యనారాయణ,సోమయ్య, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజం నిర్మిద్దాం



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల కేంద్రంలో ఉన్న రైతు వేదికలో బుధవారం ఘనంగా పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చింతపల్లి ప్రాజెక్టు అధికారి సిడిపిఓ సక్కుబాయి హాజరై మాట్లాడుతూ పోషకార లోపం లేకుండా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించడం కోసం మనమందరం సహాయపడాలని ప్రతి రోజు భోజనంలో పోషకారాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని, సీజన్‌లో దొరికే పండ్లు, కూరగాయలు, ప్రతి రోజు తినాలని గర్భిణీ స్త్రీలు ఐరన్ పోలిక్ మాత్రలను రోజు తీసుకోవాలని క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు యశోద, శ్రీలత, ఎంపీడీవో మున్నయ్య, ఎంఈఓ శ్రీనివాస్, డిప్యూటీ తాహసిల్దార్ నిర్మల, మెడికల్ ఆఫీసర్, డాక్టర్ శాలిని, హెల్త్ సూపర్వైజర్ అమృత ఏఎన్ఎం, అరుణ, అంగన్వాడీ టీచర్లు, రమాదేవి, శోభ, రజిత నిర్మలాదేవి, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరిగా ఇప్పించాలని మండల పశువైద్యాధికారి గంధం నాగయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని దోనియాల గ్రామంలో సిబ్బందితో కలిసి పశువులకు గాలికుంటు టీకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు టీకాలు వేయకపోవడం వలన అనారోగ్యానికి గురవుతాయని అన్నారు. గేదేలలో పాల దిగుబడి తగ్గుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఎల్ఎస్ఏ పాత్లావత్ నిర్మల, గోపాలమిత్రలు భూతరాజు సైదులు, పంది వెంకులు, పంచాయతీ కార్యదర్శి రావులు కోటేష్, రైతులు కొండల్, రామకృష్ణ, సత్యనారి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## సిపి సజ్జనార్‌కు శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/డిండి;** నూతనంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ (సిపి)గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్‌ను బుధవారం హైదరా బాద్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన రమావత్ లక్ష్మి పతి రాథోడ్ శుభాకాంక్షలు తెలిపారు. సజ్జనార్ చిత్రం ఫోటోను మెమెంటోగా బహుకరించారు.



## పోషకాహారంతో ఆరోగ్యవంతమైన సమాజం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల కేంద్రంలో ఉన్న రైతు వేదికలో బుధవారం ఘనంగా పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చింతపల్లి ప్రాజెక్టు అధికారి సిడిపిఓ సక్కుబాయి హాజరై మాట్లాడుతూ ప్రతి రోజు తినాలని గర్భిణీస్త్రీలు ఐరన్ పోలిక్ మాత్రలను రోజు తీసుకోవాలని క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు యశోద, శ్రీలత, ఎంపీడీవో మున్నయ్య, ఎంఈఓ శ్రీనివాస్, డిప్యూటీ తాహసిల్దార్ నిర్మల, మెడికల్ ఆఫీసర్, డాక్టర్ శాలిని, హెల్త్ సూపర్వైజర్ అమృత ఏఎన్ఎం పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లకై రాజ్యాంగ సవరణ చేయాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** 42శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం రాజ్యాంగ సవరణ చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులుగౌడ్ అన్నారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల సాధన కోసం పార్లమెంట్‌ను సమావేశ పరిచి జాతీయ పార్టీలన్నింటి మద్దతుతో భారత రాజ్యాంగాన్ని సవరించాలని అన్నారు. తమిళనాడు రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చారని, తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు 42శాతం సాధించాలంటే ఆ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలంటే తప్పనిసరిగా రాజ్యాంగ సవరణ తప్పనిసరి అని వెంటనే పార్లమెంట్‌ను సమావేశపరిచి బిల్లును పాస్ చేసి రాష్ట్రపతితో సంతకం పెట్టిస్తేనే బిల్లులకు సార్ధకత ఉంటుందన్నారు.

## ప్రశంసా పత్రాల అందజేత



**ప్రజాపక్షం/డిండి;** మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళా శిశు అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో దేవరకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో బుధవారం జరిగిన సమావేశంలో అక్టోబర్ పోషణ పక్షం మాసంలో ఉత్తమ సేవలందించిన డిండి మండలంలోని కందుకూరు సెక్టార్ పరిధిలోని సూపర్‌వైజర్ రమణ, తవకలాపూర్ అంగన్‌వాడీ కేంద్రం2 అంగన్‌వాడీ టీచర్ భయ్యా రమా వెంకట్, అంగన్‌వాడీ కేంద్రం1 ఆయా గుడిసెర్ల సైదమ్మలకు ఉత్తమ సేవలందించినందుకు ప్రశంసా పత్రాలను దేవరకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అందజేశారు. ఈకార్యక్రమంలో దేవరకొండ తహాశీల్దార్ మధుసూధన్‌రెడ్డి, ఎంపిడివో డానియల్, మండల ఎంపిడివో పాల్గొన్నారు.

## యువ కమ్యూనిస్టుల సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** డిసెంబర్ 19న రామన్నపేటలో జరిగే యువ కమ్యూనిస్టుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య కోరారు. బుధవారం మండల పార్టీ కార్యాలయంలో ఆయన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, నాయకులు కూరెళ్ల నరసింహాచారి, బోయిని ఆనంద్, గన్నెబోయిన విజయభాస్కర్, ఎండి.రషీద్, గొరిగె సోములు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల పరిధిలోని ప్రాథమిక, ఉన్నత, మోడల్ స్కూల్, కస్తూరిబా పాఠశాలలకు చెందిన 24 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అలాగే ఇటీవల జిల్లాస్థాయిలో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న ఏడుగురు ఉపాధ్యాయులకు, మండల వనరుల కేంద్రం సిబ్బందికి బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ముఖ్య అతిథి ఎంపిడిఓ మునయ్య, స్పెషల్ ఆఫీసర్ బి వేణుగోపాల్, ఏపీఓ రవికుమార్, మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్ వివిధ సంఘాల నాయకుల చేతుల మీదుగా 33 మంది ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మునయ్య, ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నారని అభినందించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానో



పాధ్యాయులు శ్రీమతి మాలతి, శ్రీమతి శారద, రూప్ సింగ్, శ్రీమతి రామ తులసి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వెంకటేశం, కేజీబీవీ ఎస్ఓ సంఘ నాయకులు ఉదావత్ లచ్చిరాం, పాల్వాయి వెంకటరెడ్డి, మాస బాలరాజు, నాగవరం శ్రీనివాస్, సభావాట్ వెంకట కుమార్, శ్రీ రమణ, విటల్, రమేష్ గ్యార వెంకటేష్, కృష్ణారెడ్డి, శ్రీశైలం, బాలాజీ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని పరిశీలన



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంలోని పీఏసీఎస్ సెంటర్‌లో తడిసిన ధాన్యాన్ని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో రైతులు తీవ్రంగా నష్టపోయారని, సీఎంకు రాజకీయాలు తప్పా రైతుల బాధలను పట్టించుకునే స్థితిలో లేడన్నారు. కేసీఆర్ హయాంలో సీజన్ మొదలయ్యేకంటే ముందే కావాల్సిన వనరులు సమకూర్చేవారని, అధికారులు, మిల్లర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి కొనుగోలులో లోపాలు లేకుండా చూసేవారని అన్నారు. కాంగ్రెస్ హాయంలో మద్దతు ధర ఇవ్వకుండా రైతులు నష్టపోయేలా చేస్తున్నారని, ప్రభుత్వం రూ.230 మద్దతు ధర ఇస్తే మిల్లర్లు రూ.1500 ఇస్తున్నా మిల్లర్లును ప్రభుత్వం హెచ్చరించడం లేదన్నారు. రైతులు పండించిన మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బందెల రాములు, మాజీ ఎంపీటీసీలు సాల్వేరు అశోక్, వేమవరం సుధీర్‌బాబు, గొరిగె నరసింహ, బదుల రమేష్, ఎస్కె.చాంద్ పాల్గొన్నారు.

## ప్రింట్ మీడియా నూతన అధ్యక్షుడిగా బూడిద శ్రీహరి



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ నూతన కార్యవర్గం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా బూడిద శ్రీహరి(ఆంధ్రజ్యోతి), గౌరవ అధ్యక్షుడిగా కళ్లెం సంపత్ (సాక్షి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యాదగిరిగుట్టలో ప్రింట్ మీడియా జర్నలిస్టులు ఎన్నికల సమావేశాన్ని నిర్వహించారు. గౌరవ సలహాదారులుగా రాఘవుల అశోక్ కుమార్ (ఈనాడు ), రాగి సహదేవ్ (గ్రేటర్ డిజిటల్ న్యూస్ పోస్ట్), కైరంకొండ నవీన్ కుమార్ (యాదగిరి న్యూస్), రాగి చంద్రశేఖర్‌లు ఎన్నికయ్యారు. యూనియన్ ముఖ్య సమన్వయకర్తగా తండ జహంగీర్ (నమస్తే తెలంగాణ), వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ శేఖర్ (ప్రజాపక్షం), ఆకుల గిరిబాబు (ఆంధ్రప్రభ), ఉపాధ్యక్షులు పుట్ట హనుమంత్, షోలాపూర్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఇండ్ల మచ్చేందర్ (ప్రజాతంత్ర), సెక్రటరీ జనరల్ ఏలూరీ విక్రమ్ (ఈనాడు), కోశాధికారులు ఆరుట్ల కిషోర్ కుమార్, దంగు నరేందర్, ప్రచార కార్యదర్శి మొగిలిపాక కనకరాజు, సంయుక్త కార్యదర్శులు కొల్ల సందీప్ రెడ్డి, బి.అమర్నాథ్, కార్యవర్గ సభ్యులు సుక్కల సంజీవ, శిఖ సాయికిషోర్, కర్రే గణేష్, మీస వెంకటేష్, ఓరుగంటి శివకుమార్ ఎన్నికయ్యారు. ఈ కమిటీ రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుంది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీహరి మాట్లాడుతూ యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతామని, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం నూతన కార్యవర్గం, సభ్యుల సహకారంతో నిరంతరం కృషి చేస్తామన్నారు.

## మద్యం సేవించి రాష్ డ్రైవింగ్

**ప్రజాపక్షం/నందికొండ:** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలని లో రోజు రోజుకు ఆకతాయిల ఆగడాలకు హద్దూ,అదుపూ లేకుండాపోతోంది. రోజు పెచ్చుమీరుతున్న ఆకతాయిల చర్యలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.మద్యం సేవించి రణగోణధ్వనులు, వింతైన హారన్లతో ర్యాష్ డ్రైవింగ్ తో ద్విచక్ర వాహనాలు నడుపుతూ స్థానికులను భయాందోళనలకు గురిచేస్తున్నారు. వీదుల వెంట పాఠశాలల ముందు ఇష్టారాజ్యంగా వాహనాలపై చెక్కర్లు కొడుతున్నారు. ఎటు నుంచి బైక్ వస్తుందో..ఎవరిని ఢీ కొడతారో తెలియక జనం బెంబేలెత్తిపోతున్నారు. ఎవరైన ప్రశ్నించినా.. అంత వేగం ఎందుకు? అని అడిగితే మద్యం మత్తులో దాడికి దిగుతున్నారని స్థానికులు వాపోతున్నారు ప్రధాన రహదారుల్లో ఒకటైన హిల్ కాలని ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుండి బస్టాండ్ మార్గంలో అదేవిధంగా



ప్రభుత్వ పాఠశాలల ముందు ఒకే బైక్‌పై నలుగురుకి తగ్గకుండా ఆకతాయిలు మద్యం సేవించి అమ్మయిల ముందు రెచ్చిపోయి మితిమీరిన రాకెట్ స్పీడ్ వేగంతో వాహనాలు నడుపుతూ వాహనాలపై విన్యాసాలు చేయటం సర్వసాధారణమై పోయింది. మరొక విషయం ఏంటంటే వీళ్ళందరూ మైనర్లు కావడం గమనార్హం. తక్షణమే స్పందించి వీరి ఆగడాలకు చెక్ పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని స్థానికులు కోరుతున్నారు.



## యోగాలో సెయింట్ ఆన్స్ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఆదియోగి పరమేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాలుగవ రాష్ట్ర స్థాయి యోగ పోటీలలో మహిళా విభాగంలో నకిరేకల్ కు చెందిన సెయింట్ ఆన్స్ పాఠశాల యోగ టీచర్ కొండ నిర్మల గోల్డ్ మెడల్, విద్యార్థుల విభాగంలో కొండ యశస్విని, ఏ గాయత్రి, పి జెస్సికా, గోల్డ్ బహుమతులు పొందగా, ఎం రాకేష్, ఈ మనస్వి, జి సాయి చందర్, ఏ విశాల్, ఎన్ రక్షిత, బి హిమబిందు సిల్వర్ మెడల్స్, బీ గాయత్రి, ఆర్ శివానంద గౌడ్, పి వైష్ణవి బ్రాంచ్ మెడల్ లు పొందారు. వీరికి టి వై టి టి సి రాష్ట్ర అధ్యక్షుడు పి రవికిషోర్, ఆదియోగి ఫౌండేషన్ షన్ ప్రెసిడెంట్ పి వినోద్ బహుమతులు అందజేశారు, గెలుపొందిన వారిని పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ లీనా ఆంటోనీ, ఉపాధ్యాయులు అభినందించారు.

## కుమ్మర సంఘం జిల్లా కన్వీనర్‌గా భిక్షపతి

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం జిల్లా శాఖ సర్వసభ్య సమావేశమును జిల్లాలోని 33 మండలాలు ఆరు నియోజకవర్గాల ప్రతినిధులతో ధర్వేశిపురం లో నిర్వహించారు.ఈ సందర్భంగా సమావేశం అనంతరం తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం జిల్లా కన్వీనర్ గా నార్కట్‌పల్లికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు,విద్యావేత్త రాధారపు బిక్షపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కో కన్వీనర్ గా గంగాధరి వెంకటేశ్వర్లుతో పాటు పదిమంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం, జిల్లా నాయకులు నిమ్మన గోటి లింగయ్య, ఆమంచి విజయ్ కుమార్, చిట్టిమల్ల దశరథ ,బొడ్డుపల్లి రమేష్, ఎలిజాల వెంకన్న, బత్తుల కృష్ణయ్య, నిమ్మనగోటి వెంకన్న, నిదానపల్లి వెంకటస్వామి, కంభంపాటి సతీష్, తాడూరి చంద్రం, ఎగిరే శెట్టి అనిత, చిలువేరు సత్తయ్య, నిమ్మనగోటి శ్యాంప్రసాద్, కంచర్ల రాము, ఆమంచి వెంకటేశ్వర్లు, ఆమంచి శరత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ప్రశాంతత



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు సెలక్షన్స్ బుధవారం స్థానిక మేకల అభినవ్ అవుట్డోర్ స్టేడియంలో అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు ఖోఖో పోటీలు నిర్వహించి జిల్లా స్థాయి క్రీడలను జిల్లా కార్యదరి డి విమల ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు నేర్చుకోవడం ద్వారా విద్యార్థుల్లో చురుకుదనంతో పాటు శారీరక ఆరోగ్యం తద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్లు ఎన్ రాజశేఖర్ రెడ్డి, వీసం రాజు ,జయ ,శోభారాణి ,సత్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డి ,సురేందర్ రెడ్డి ,యుగేందర్ రెడ్డి ,శ్రీనివాసరెడ్డి ,గఫర్ ,ఇర్ఫాన్ బ్రహ్మయ్య శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు ఎంపిక చేశారు.

## అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/కోదాడ:** పట్టణ పరిధి హుజూర్‌నగర్ రోడ్డులోని ఎన్.ఆర్.ఎస్ కళాశాలలో బుధవారం మాజీ రాష్ట్రపతి, సైంటిస్ట్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా కలాం చిత్రపటానికి కళాశాల చైర్మన్ వడ్డే రాకేష్‌చౌదరి, డైరెక్టర్ మనోహర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కరస్పడెంట్ వేణుగోపారావు, మైనం రాజయ్య, వైస్‌ప్రిన్సిపాల్ జీ.పీ, అధ్యపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఎత్తివేయాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన ద్వారా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు,సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును బిల్లును రాష్ట్ర గవర్నర్ వెంటనే ఆమోదించి అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ ఆర్‌డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్‌డీఓ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల సాధనకు ఈనెల 18న తలపెట్టిన బంద్ ఫోర్ జస్టిస్‌కు సిపిఐ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తుందని తెలిపారు. లఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు కంబాల శ్రీనివాస్,దేవరం మల్లీశ్వరీ,యల్లావుల రమేష్,మామిడి వెంకయ్య,చెన్నగాని సైదులు,మామిడి నర్సయ్య.ఇందిరాల వెంకటేశ్వర్లు,గుంజ సీతారాములు,బత్తిని మల్లయ్య,బత్తిని ప్రసాద్,పుల్లయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్(గరిడేపల్లి):** పార్లమెంట్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు గా కేంద్ర ప్రభుత్వం వెంటనే చట్టాన్ని తేవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ హక్కుల సాధన సమితి,సిపిఐ పార్టీలు ఇచ్చిన పిలుపు లో భాగంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గరిడేపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి తహశీల్దార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య,ప్రధాని సైదులు,చిక్కుళ్ళ సైదులు, లపోకల ఆంజనేయులు,అంబటి వెంకట్‌రెడ్డి,అంబటి గోవింద్ రెడ్డి, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు,వెంకన్న పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వలిగొండ :** మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపు మేరకు ప్రధాన రహదారిపై సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి అధ్యక్షతన రాస్తారోకో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు సాయిని యాదగిరి, తెలంగాణ ఉద్యమకారులు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎలగందుల అంజయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, పట్టణ కార్యదర్శి సల్వాది రవీందర్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసిమాచారి, మండల సమితి సభ్యులు బొడిగే సుదర్శన్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం ) :** బీసీ రిజర్వేషన్లపై కేంద్రం ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి 42 శాతం రిజర్వేషన్లు అమలు పరచాలని కోరుతూ మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్ మాట్లాడుతూ తక్షణమే బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని లేని పక్షంలో అన్ని బీసీ సంఘాలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని అన్నారు. సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు జక్క దయాకర్ రెడ్డి, సోలిపురం లింగారెడ్డి, గుర్రం రాజమణి, మారుపాక అంజయ్య, మండల సిపిఐ నాయకులు మజ్జిగ నరసయ్య, సోమనబోయిన నరసింహ, దుర్గపతి నరసయ్య, అంబోజు రాములు, కొమ్ము కిష్టయ్య, సుల్తాన్ పురుషోత్తం, కంబాలపల్లి కిష్టయ్య, మరిపెల్లి రాములు, భాషబోయిన చంద్రయ్య, సుల్తాన్ ధనలక్ష్మి , సుదగాని ఆగయ్య, గోపనపోయిన గోపాల్, దంతూరి ఎల్లయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మోటకొండూరు :** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు కేటాయించిన 42 శాతం రిజర్వేషన్లపై హై కోర్టు స్టే ఎత్తివేయాలని లేని బిసిలు అందరూ ఏకమై ఆందోళన ఉధృతం చేస్తామని మోటకొండూరు మండల బిసి రిజర్వేషన్ల సాదనసమితి అధ్యక్షుడు ఆలేటి బాలరాజు, మండల సిపిఐ కార్యదర్శి గాదగాని మాణిక్యంలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో శేషయ్యనగర్ అంబేద్కర్ చౌరస్తాలో బీసీల రిజర్వేషన్ స్థానిక ఎన్నికలు 42 శాతం ఇవ్వాలని హైకోర్టు ఇచ్చిన స్టేను వెనకకి తీసుకోవాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం ఇచ్చి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పల్లె వెంకన్న, పల్లె శీను, జీవికిలపల్లి పాండు, ఎండి గుంశీ, తండ రాములు, కొరటి కంటి సిద్ధయ్య, నల్ల రాములు, కొట్టిపాముల సునీల్, కొల్లూరు మల్లేషా, బీరకాయల మల్లేష్, ఆలేటి శీను, గిరబోయిన సుధాకర్, గోపి తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** బీసీ రిజర్వేషన్లు ఒక్క శాతం తగ్గినా రాష్ట్రం అగ్నిగుండగా మారుతుందని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కళ్లెం కృష్ణ తీవ్రంగా హెచ్చరించారు. బీసీ హక్కులసాధన సమితి, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సంయుక్త ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నిలబడి నిరసన తెలియజేసి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కలేపల్లి మహేందర్, గుట్ట పట్టణ కార్యదర్శి బబ్బురి శ్రీధర్, మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన బంగారూ, మాటూరు మల్లయ్య,



నమిల సంజీవ, ఆరె పుష్ప, మునికుంట్ల నరసమ్మ, బీసీ హక్కుల సాధన సమితి మండల కార్యదర్శి అనంతుల నరసింహ ఉన్నారు.

**ప్రజాపక్షం/ రామన్నపేట:** బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను రద్దు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి సీపీఐ, బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందించి మాట్లాడారు. ఈనెల 18న నిరసన ధర్నాలు, రాస్తారోకో కార్యక్రమాలను చేపడ్తామని బీసీలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు శివరాత్రి సమ్మయ్య, పార్టీ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, సీపీఐ సీనియర్ నాయకులు వీరమళ్ల ముత్తయ్య, గంగాపురం వెంకటయ్య, భగవంతం, రచ్చ దయాకర్, ఉట్కూరి కృష్ణ, పెండెం రవీందర్, సల్లా ఉపేందర్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీ జనాభాకు అనుకూలంగా కోర్టు ఉత్తర్వులు ఇచ్చిన ప్రకారం 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చిలువేరు అంజయ్య మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా పొందిన హక్కులను అమలు చేయాలని కోరారు. బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, మాజీ సర్పంచ్ పొట్ట సత్యం, బొమ్మగాని చంద్రయ్య, దంటిక శంకరయ్య, పందుల యాదగిరి, రాజు, మాధగోని బాలరాజు, బిసి హక్కుల సాధన సమితి నాయకులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చింతలపాలెం :** బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జిఓతోపాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు స్టే విధించడంపై సిపిఐ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఉస్తెల సృజన, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉస్తెల నారాయణరెడ్డి, మండల కార్యదర్శి చింతిరాల రవి, చిత్తలూరి వీరబాబు, భీమిశెట్టి సత్యనారాయణ, దొంగల అంకరాజు, చింతల కృష్ణ, సాయి, రాకేష్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రసాద్, వీరబాబు, ప్రసాద్, తాతా పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను రద్దు చేయాలని రాష్ట్ర బీసీ హక్కుల సాధన సమితి పిలుపు మేరకు సిపిఐ పార్టీ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అన్నేమైన వెంకటేశం, పిట్టల శంకర్, ఎనగళ్ల రాజప్ప, పల్లపు మల్లేశం, కూర రాములు పాల్గొన్నారు.



## ‘క్యాట్’ లెవల్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు సత్తా

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని కృష్ణ మానస కాలనీలోగల శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు క్యాట్ లెవల్1 ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. గత సెప్టెంబర్‌లో జరిగిన క్యాట్ (నాలెడ్జ్ అసెస్టెంట్ టెస్ట్) పరీక్షలో 69 మంది విద్యార్థులు లెవల్ 2కి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థులను బుధవారం ఆయన పాఠశాలలో అభినందించి సర్టిఫికెట్లు అందించి మాట్లాడారు. చాట్ పరీక్షలో 36, మ్యాట్ పరీక్షలో 23, ప్యాట్ పరీక్షలో 10 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. ఎలాంటి పరీక్షలోనైనా శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ముందుంటారని, భవిష్యత్తులో మరిన్ని మంచి ఫలితాలు సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యా సంస్థల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, శ్రీవిద్య, ఏజీఎం సుజిత, కోఆర్డినేటర్ వెంకట్, డీన్ సోమయ్య, సీ ఇన్‌చార్జి గౌతమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉపాధ్యాయుల స్నాక్స్ వితరణ

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని మునిపంపుల జడ్పీహైస్కూల్‌లో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు స్నాక్స్ వితరణ చేశారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం జయంతి సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ప్రతిరోజు సాయంత్రం 9. 10వ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నందున ఇబ్బందులు పడకుండా ఉండేందుకుగాను వారికి పాఠశాల తరుపున స్నాక్స్ అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు అబ్దుల్‌కలాంను ఆదర్శంగా తీసుకోని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రధానోపాధ్యాయుడు దొడ్డి స్వామి కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుమల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మనోహర్, మంజుల, త్రివేణి, ప్రసాద్, మంజుల, పాల్వంచ హరికిషన్, గాదె పారిజాత, అమరయ్య, గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

